# ద్వితీయోపదేశ కాండము 9వ అధ్యాయము

## దేవుడైన యెహోవా దహించు అగ్ని

1 ఇశ్రాయేలూ వినుము; నీ కంటె గొప్ప బలముగల జనములను ఆకాశమంటు ప్రాకారములుగల గొప్ప పట్టణములను
స్వాధీనపరచుకొనుటకై నేడు నీవు యొర్దానును దాటబోవుచున్నావు. 2 ఆ ప్రజలు గొప్పవారు ఉన్నతదేహులు, వారు నీవు ఎరిగిన
అనాకీయుల వంశస్థులు. అనాకీయుల యెదుట ఎవరు నిలువగలరు అనుమాట నీవు వింటివి గదా. 3 కాబట్టి నీ దేవుడైన యెహోవా
తానే దహించు అగ్నివలె నీ ముందర దాటి పోవుచున్నాడని నేడు నీవు తెలిసికొనుము. ఆయన వారిని నశింపజేసి నీ యెదుట వారిని
కూలద్రోయును. యెహోవా నీతో చెప్పినట్లు నీవు వారిని వెళ్లగొట్టి వేగమే వారిని నశింపజేసెదవు. 4 నీ దేవుడైన యెహోవా నీ యెదుట
నుండి వారిని తోలివేసిన తరువాత - నేను ఈ దేశమును స్వాధీనపరచుకొనునట్లుగా యెహోవా నా నీతినిబట్టి నన్ను ప్రవేశపెట్టెనని
అనుకొనవద్దు. ఈ జనముల చెడుతనమునుబట్టియే యెహోవా నీ యెదుట నుండివారిని వెళ్లగొట్టుచున్నాడు. 5 నీవు వారి దేశమునకు
వచ్చి దాని స్వాధీనపరచుకొనుటకు నీ నీతియైనను నీ హృదయ యదార్థతయైనను హేతువు కాదు. ఈ జనముల చెడుతనమును బట్టియే
యెహోవా నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణము చేసిన మాటను స్థాపించుటకై నీ దేవుడైన యెహోవా వారిని నీ
యెదుటనుండి వెళ్లగొట్టుచున్నాడు. 6 మీరు లోబడనొల్లనివారు గనుక ఈ మంచి దేశమును స్వాధీనపరచు కొనునట్లు నీ దేవుడైన
యెహోవా నీ నీతినిబట్టి నీకియ్యడవని నీవు తెలిసికొనవలెను.

## Deuteronomy 9 ***The Israelites not to think their success came by their own worthiness.***

9:1 Hear, O Israel: Thou *art* to pass over Jordan this day, to go in to possess nations greater and mightier than thyself, cities great and fenced up to heaven, 9:2 A people great and tall, the children of the Anakims, whom thou knowest, and *of whom* thou hast heard *say,* Who can stand before the children of Anak! 9:3 Understand therefore this day, that the LORD thy God *is* he which goeth over before thee; *as* a consuming fire he shall destroy them, and he shall bring them down before thy face: so shalt thou drive them out, and destroy them quickly, as the LORD hath said unto thee. 9:4 Speak not thou in thine heart, after that the LORD thy God hath cast them out from before thee, saying, For my righteousness the LORD hath brought me in to possess this land: but for the wickedness of these nations the LORD doth drive them out from before thee. 9:5 Not for thy righteousness, or for the uprightness of thine heart, dost thou go to possess their land: but for the wickedness of these nations the LORD thy God doth drive them out from before thee, and that he may perform the word which the LORD sware unto thy fathers, Abraham, Isaac, and Jacob. 9:6 Understand therefore, that the LORD thy God giveth thee not this good land to possess it for thy righteousness; for thou *art* a stiffnecked people.

## పోతదూడ

7 అరణ్యములో నీవు నీ దేవుడైన యెహోవాకు కోపము పుట్టించిన సంగతిని జ్ఞాపకము చేసికొనుము, దాని మరువవద్దు. నీవు
ఐగుప్తుదేశములో నుండి బయలుదేరిన దినము మొదలుకొని యీ స్థలమందు మీరు ప్రవేశించువరకు మీరు యెహోవా మీద తిరుగు
బాటు చేయుచునే వచ్చితిరి. 8 హోరేబులో మీరు యెహోవాకు కోపము పుట్టించినప్పుడు యెహోవా మిమ్ము నశింపజేయునంత
కోపము మీ మీద తెచ్చుకొనెను. 9 ఆ రాతిపలకలు అనగా యెహోవా మీతో చేసిన నిబంధనసంబంధమైన పలకలను తీసికొనుటకు
నేను కొండెక్కినప్పుడు, అన్నపానములు మాని ఆ కొండమీద నలువది పగళ్లు నలువది రాత్రులుంటిని. 10 అప్పుడు దేవుని వ్రేలితో
వ్రాయబడిన రెండు రాతి పలకలను యెహోవా నాకప్పగించెను. మీరు కూడివచ్చిన దినమున ఆ కొండమీద అగ్ని మధ్యనుండి
యెహోవా మీతో పలికిన వాక్యములన్నియు వాటిమీద ఉండెను. 11 ఆ నలువది పగళ్లు నలువది రాత్రులు గడచినప్పుడు యెహోవా
నిబంధన సంబంధమైన పలకలైన ఆ రెండు రాతిపలకలను నాకప్పగించి 12 - నీవు లేచి యిక్కడ నుండి త్వరగా దిగుము; నీవు
ఐగుప్తులో నుండి రప్పించిన నీ జనము చెడిపోయి, నేను వారి కాజ్ఞాపించిన త్రోవలో నుండి త్వరగా తొలగి తమకు పోతబొమ్మను
చేసికొనిరని నాతో చెప్పెను. 13 మరియు యెహోవా - నేను ఈ ప్రజలను చూచితిని; ఇదిగో వారు లోబడనొల్లని ప్రజలు. 14 నాకు
అడ్డము రాకుము, నేను వారిని నశింపజేసి వారి నామమును ఆకాశము క్రింద నుండకుండ తుడుపుపెట్టి, నిన్ను వారికంటె బలముగల
బహు జనముగా చేసెదనని నాతో చెప్పగా15 నేను తిరిగి ఆ కొండ దిగి వచ్చితిని. కొండ అగ్నిచేత కాలుచుండెను, ఆ రెండు నిబంధన
పలకలు నా రెండు చేతులలో ఉండెను. 16 నేను చూచినప్పుడు మీరు మీ దేవుడైన యెహోవా దృష్టికి పాపము చేసియుంటిరి.
పోతదూడను చేయించుకొని యెహోవా మీకాజ్ఞాపించిన త్రోవనుండి త్వరగా తొలగిపోయియుంటిరి. 17 అప్పుడును నేను ఆ రెండు
పలకలను పట్టుకొని, నా రెండు చేతులలో నుండి మీ కన్నులయెదుట వాటిని క్రిందపడవేసి పగులకొట్టి 18 మీరు యెహోవా దృష్టికి
ఆ చెడునడత నడిచి చేసిన మీ సమస్త పాపముల వలన ఆయనకు కోపము పుట్టింపగా చూచి, మునుపటివలె అన్నపానములు మాని

నలువది పగళ్లు నలువది రాత్రులు  నేను యెహోవా సన్నిధిని సాగిలపడితిని  19 ఏలయనగా మిమ్ము నశింపజేయువలెనని కోపపడిన
యెహోవా కోపోద్రేకమును చూచి భయపడితిని. ఆ కాలమందును యెహోవా నా మనవి ఆలకించెను. 20 మరియు యెహోవా అహరోను
నశింపజేయుటకు అతని మీద బహుగా కోపపడగా నేను అహరోనుకై అప్పుడే బ్రతిమాలుకొంటిని. 21అప్పుడు మీరు చేసిన పాపమును,
అనగా ఆ దూడను నేను పట్టుకొని అగ్నితో దాని కాల్చి, నలుగగొట్టి, అది ధూళియగునంత మెత్తగా నూరి, ఆ కొండనుండి పారు ఏటిలో
ఆ ధూళిని పారపోసితిని.     22 మరియు  మీరు తబేరాలోను మస్సాలోను కిబ్రోతు హత్తావాలోను యెహోవాకు కోపము పుట్టించితిరి.
23  యెహోవా – మీరు వెళ్లి నేను మీకిచ్చిన దేశమును స్వాధీనపరచుకొనుడని చెప్పి కాదేషు బర్నేయలో నుండి మిమ్ము పంపినప్పుడు
మీరు మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనక ఆయన నోటిమాటకు తిరుగబడితిరి, ఆయన మాటను వినలేదు.    24 నేను మిమ్మును
ఎరిగిన దినము మొదలుకొని మీరు యెహోవా మీద తిరుగుబాటు చేయుచున్నారు.  25  కాగా నేనుమునుపు సాగిలపడినట్లు యెహోవా
సన్నిధిని నలువది పగళ్లు   నలువది రాత్రులు సాగిలపడితిని.   యెహోవా  – మిమ్మును నశింపజేసెదననగా   26  నేను యెహోవాను
ప్రార్థించుచు ఈలాగు చెప్పితిని – ప్రభువా యెహోవా,   నీవు నీ మహిమ  వలన విమోచించి  బాహుబలము వలన ఐగుప్తులో నుండి
రప్పించిన నీ స్వాస్థ్యమైన జనమున  నశింపజేయకుము. 27 నీ సేవకులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులను జ్ఞాపకము చేసికొనుము.
ఈ ప్రజల కాఠిన్యమునైనను వారి చెడుతనమునైనను వారి పాపమునైనను  చూడకుము;   28 ఏలయనగా  నీవు ఏ దేశములో నుండి
మమ్మును రప్పించితివో ఆ దేశస్థులు – యెహోవా తాను  వారితో చెప్పిన దేశములోనికి  వారిని చేర్చలేకపోవుట  వలనను, వారిని
ద్వేషించుట వలనను, అరణ్యములో వారిని చంపుటకు వారిని రప్పించెనని చెప్పుకొందురేమో.    29 నీవు నీ అధిక బలముచేతను నీవు
చాపిన నీ బాహువుచేతను  రప్పించిన నీ స్వాస్థ్యమును నీ ప్రజలును వీరే.

***Moses reminds the Israelites of their rebellions.*** 9:7 Remember, *and* forget not, how thou provokedst the LORD thy God to wrath in the wilderness: from the day that thou didst depart out of the land of Egypt, until ye came unto this place, ye have been rebellious against the LORD. 9:8 Also in Horeb ye provoked the LORD to wrath, so that the LORD was angry with you to have destroyed you. 9:9 When I was gone up into the mount to receive the tables of stone, *even* the tables of the covenant which the LORD made with you, then I abode in the mount forty days and forty nights, I neither did eat bread nor drink water: 9:10 And the LORD delivered unto me two tables of stone written with the finger of God; and on them *was written* according to all the words, which the LORD spake with you in the mount out of the midst of the fire in the day of the assembly. 9:11 And it came to pass at the end of forty days and forty nights, *that* the LORD gave me the two tables of stone, *even* the tables of the covenant. 9:12 And the LORD said unto me, Arise, get thee down quickly from hence; for thy people which thou hast brought forth out of Egypt have corrupted *themselves;* they are quickly turned aside out of the way which I commanded them; they have made them a molten image. 9:13 Furthermore the LORD spake unto me, saying, I have seen this people, and, behold, it *is* a stiffnecked people: 9:14 Let me alone, that I may destroy them, and blot out their name from under heaven: and I will make of thee a nation mightier and greater than they. 9:15 So I turned and came down from the mount, and the mount burned with fire: and the two tables of the covenant *were* in my two hands. 9:16 And I looked, and, behold, ye had sinned against the LORD your God, *and* had made you a molten calf: ye had turned aside quickly out of the way which the LORD had commanded you. 9:17 And I took the two tables, and cast them out of my two hands, and brake them before your eyes. 9:18 And I fell down before the LORD, as at the first, forty days and forty nights: I did neither eat bread, nor drink water, because of all your sins which ye sinned, in doing wickedly in the sight of the LORD, to provoke him to anger. 9:19 For I was afraid of the anger and hot displeasure, wherewith the LORD was wroth against you to destroy you. But the LORD hearkened unto me at that time also. 9:20 And the LORD was very angry with Aaron to have destroyed him: and I prayed for Aaron also the same time. 9:21 And I took your sin, the calf which ye had made, and burnt it with fire, and stamped it, *and* ground *it* very small, *even* until it was as small as dust: and I cast the dust thereof into the brook that descended out of the mount. 9:22 And at Taberah, and at Massah, and at Kibroth-hattaavah, ye provoked the LORD to wrath. 9:23 Likewise when the LORD sent you from Kadesh-barnea, saying, Go up and possess the land which I have given you; then ye rebelled against the commandment of the LORD your God, and ye believed him not, nor hearkened to his voice. 9:24 Ye have been rebellious against the LORD from the day that I knew you. 9:25 Thus I fell down before the LORD forty days and forty nights, as I fell down *at the first;* because the LORD had said he would destroy you. 9:26 I prayed therefore unto the LORD, and said, O Lord GOD, destroy not thy people and thine inheritance, which thou hast redeemed through thy greatness, which thou hast brought forth out of Egypt with a mighty hand. 9:27 Remember thy servants, Abraham, Isaac, and Jacob; look not unto the stubbornness of this people, nor to their wickedness, nor to their sin: 9:28 Lest the land whence thou broughtest us out say, Because the LORD was not able to bring them into the land which he promised them, and because he hated them, he hath brought them out to slay them in the wilderness. 9:29 Yet they *are* thy people and thine inheritance, which thou broughtest out by thy mighty power and by thy stretched out arm.